Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం


Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 279 పేజీలు 8 వెల : 5 శనివారం 11 ఏప్రిల్ 2026







క్రిమినల్స్ ఇలానే రాజకీయంచేస్తారు

మంత్రులతో సిఎం చంద్రబాబు నాయుడు

## పరాకాష్టకు చేరిన వైసిపి రాజకీయం

# కేబినేట్ ఎజెండా ముందే లీక్

కీలక అంశాలు సైతం ముందే వెల్లడి

గతంలో ఇలా జరిగితే ఎన్టీఆర్ కేబినేట్ రద్దు చేశారు

సమాచారం లీక్ అయితే అందుకు మంత్రులదే బాధ్యత

కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్

జలధార తదితర పథకాలపై ప్రచారం కల్పించాలని ఆదేశం

గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు.

2లో..

## రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం


క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో మూడు సంస్థల ఏర్పాటు

విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు

విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపు

సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్‌ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాలు

కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



2లో..

మొత్తం రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయి. అదేవిధంగా, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా మూడు సంస్థల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇక జోనల్ వ్యవస్థకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. రాష్ట్ర పరిపాలనలో సమతుల్యత కోసం తీసుకునే చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు.



జిల్లాకు సాగునీటి వసతి కల్పించడమే లక్ష్యం

వంశధారతో సమస్యలను తీర్చే ప్రయత్నం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

## శ్రీకాకుళం సాగునీటిని గాలికి వదిలేసిన వైసిపి

ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు

జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం

ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం

2లో..

మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు.



2లో..

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో

గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా

కేవలం కమీషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు

రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం

జిహెచ్‌ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది

మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



2లో..

## అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

మీతో కలిసి పని చేయమని చెప్పిండు

ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ

ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. 'అన్నా.. మీతో కలిసి పని చేయమని దేవుడే పంపించాడన్నా' అని కేసీఆర్‌తో అన్నారు. " ప్రస్తుతం రాష్ట్రానికి నష్టం జరుగుతోంది. కేసీఆర్‌తో కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ఇన్నాళ్లకైనా కేసీఆర్‌తో కలిసి పని చేసే అవకాశం రావడం సంతోషం" అని జీవన్‌రెడ్డి అన్నారు.



2లో..

మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ

ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు

రాజకీయ లబ్దికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే

తెలంగాణలో డీ లిమిటేషన్ నూ రేవంత్ నివేదిక సమర్పణ


## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు

వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి



2లో..

## మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

అప్పుడు మూడు రాజధానులని ఎందుకు అన్నారు

ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుకైనా పేర్చారా

ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు

పులివెందులకు అవి గొడ్డలి పేరు పెట్టాలి

అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి

మీడియా ముందు జగన్‌ను ఏకి పారేసిన వైఎస్ షర్మిల

మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళ్లు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం.



2లో..

## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ



న్యూఢిల్లీ: తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

# పరాకాష్టకు చేరిన వైసిపి రాజకీయం



అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు 3 గంటలకు పైగా సాగింది. ఈ సమావేశంలో.. అమరావతికి ఆమోదంపై కేంద్రానికి, ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు.. కీలక సమాచారం లీక్ అవుతున్న అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండాతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు ముందుగానే బయటకు ఎలా వస్తున్నాయంటూ మంత్రులను ప్రశ్నించారు. ఇకపై క్యాబినెట్ సమావేశానికి ముందే ఎజెండా లీకైతే సంబంధిత మంత్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసుల్లో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తెలిసినా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు మంత్రులను సూచించారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా సీఎం మంత్రులకు పలు సూచనలు చేశారు. 'జలధార' పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పాస్‌బుక్స్ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత మంత్రులు నెలకు కనీసం నాలుగు సార్లు ప్రాంతాల వారీగా పర్యటించాలని ఆదేశించారు. 'సూర్య ఘర్' పథకంపై మరింత దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాదితో ముగియనున్న లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రులకు నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. ఇక, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఏపీ కేబినెట్‌లో లీకుల అంశంపై సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. కేబినెట్ సమావేశం ప్రారంభమైనా అజెండా మాత్రం మంత్రులకు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే స్టడీ చేసుకుని కేబినెట్‌కు వచ్చే వీలు ఉండేదన్నారు. దీంతో వివిధ శాఖల కార్యదర్శుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలు రాను రాను మరింత ఉపయోగపడాల్సింది పోయి క్లిష్టంగా మారుతున్నాయంటూ అధికారుల తీరను ముఖ్యమంత్రి తప్పుబట్టారు. కార్యదర్శులు గతంలో స్జబెక్టుల్లో భాగస్వాములవుతూ చర్చల్లో ఏ సందేహం వచ్చినా పూర్తిగా నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇప్పుడా పరిస్థితి లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ ఎక్కువ సంఖ్యలో డీమ్డ్ యూనివర్సిటీలను అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని సీఎం తెలిపారు. జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రతి మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి నాలుగు కార్యక్రమాల్లో అయినా పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు. జలధారకు ఉపాధి హామీ నిధులు అనుసంధానం అయ్యేలా పనులు చేపట్టాలని సీఎం నిర్దేశిరచారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ కింద వీలైనన్ని ఎక్కువ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ ఉండాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

**క్రిమినల్స్ ఇలానే రాజకీయంచేస్తారు**

**మంత్రులతో సిఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి: వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు.. ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరని సీఎం చంద్రబాబు అన్నారు. వైసిపి క్రిమలన్ రాజకీయాలతో జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సూచించారు. వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఏబీ కేబినెట్‌లో చర్చ జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'కొత్త పలుకు కాదు... ఇక పలుకే ఉండదు' అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు రామానాయుడు కేబినెట్‌కు తెలియజేశారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో నూ ఫర్మ్‌గా డీల్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. బెదిరించి భయపెడదామని అనుకుంటున్నారని మండిపడ్డారు. ఇటువంటి రాజకీయాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించాలని, అన్ని విషయాలను ప్రజలకు తెలియజేయాలని మంత్రులకు సీఎం సూచించారు. 'క్రిమినల్స్ ఇలానే రాజకీయాలు చేస్తారు. వాళ్ల ఆటలు సాగనివ్వకూడదు. ప్రజలకు నిజాలు తెలియచేస్తే సరిపోతుంది. డైవర్షన్ పాలిటిక్స్‌కు వాళ్లు అలవాటు పడ్డారు' అంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు.

# రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం




అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో దాదాపు 3 గంటలకు పైగా కేబినెట్ భేటీ కొనసాగగా.. ముఖ్యంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి మంత్రి మండలి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సమావేశంలో 16వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించిన పలు పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయి. అదేవిధంగా, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా మూడు సంస్థల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇక జోనల్ వ్యవస్థకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. రాష్ట్ర పరిపాలనలో సమతుల్యత కోసం తీసుకునే చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు. పలు పరిశ్రమలు, సంస్థలకు భూ కేటాయింపుల విషయంలో కూడా కేబినెట్ అనుమతులు ఇచ్చింది. మొత్తం 60కి పైగా ఎజెండా అంశాలను పరిశీలించిన కేబినెట్, వాటిలో ముఖ్యమైన వాటికి ఆమోదం తెలిపింది. మొత్తానికి, ఈ కేబినెట్ సమావేశం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే పలు నిర్ణయాలతో ముగిసిందని అధికారులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ సౌకర్యం రానుంది. సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్‌ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు.

ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు.

ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం

# శ్రీకాకుళం సాగునీటిని గాలికి వదిలేసిన వైసిపి



శ్రీకాకుళం:ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాకుళంలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు. శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధారితమని, జిల్లా ప్రజలకు సాగునీటి భద్రత కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వంశధార నీటిని సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాలని పూనుకున్నట్లు ఆయన చెప్పారు. 2010లో వంశధార ట్రైబ్యునల్ ఏర్పాటు అయ్యిందని.. అప్పటి నుంచి నేరడి బ్యారేజ్ విషయంలో ఒడిశాతో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు ఆయన చెప్పారు.

2024లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేరడి బ్యారేజ్ సమస్యపై దృష్టి పెట్టామని ఈ సందర్భంగా రామ్మోహన్ చెప్పుకొచ్చారు. ఒడిశాలోనూ బీజేపీ ప్రభుత్వం రావటంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. వంశధార ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్ తెచ్చుకున్నామని.. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమైందని తెలిపారు. దీనిపై వైసీపీ నేతలు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అయినా తన మొదటి ప్రాధాన్యత జిల్లా అభివృద్ధికే అని రామ్మోహన్ స్పష్టం చేశారు. త్వరలో నేరడి బ్యారేజ్ పనులు ప్రారంభమవుతాయని.. రైల్వే జోన్ సాధించుకోవటం మరో విజయమంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఉద్దానం ప్రాంతంలోని ఏడు రైల్వేస్టేషన్లను కొత్త రైల్వే జోన్‌లో పెట్టించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. తిరుపతి వెళ్లే భక్తుల కోసం హంసఫర్ ఎక్స్‌ప్రెస్ ఇకపై శ్రీకాకుళం నుంచి బయలుదేరుతుందంటూ ఆయన గుడ్ న్యూస్ చెప్పారు. పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామని.. పొందూరు ఖాదీకి జియో ట్యాగ్ సాధించామనీ వెల్లడించారు. కేంద్రం నుంచి జిల్లాకు అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూస్తున్నానని రామ్మోహన్ పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ ఆగ్రహించారు. ప్రజల కోసం పని చేసే నేతలైతే కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేసిన పనులను అభినందించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మక ఘట్టమని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అమరావతి బిల్లుకు కాంగ్రెస్ కూడా మద్దతు ఇచ్చిందని.. జగన్ పార్టీ మాత్రం బిల్లు సందర్భంగా పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిందని మండిపడ్డారు. అమరావతి చట్టబద్ధత కోసం సీఎం చంద్రబాబు నాయుడు చాలా కృషి చేశారని చెప్పుకొచ్చారు. రాజధానిగా అమరావతికి రాష్ట్ర ప్రజలు ఎన్నికల ద్వారా సంపూర్ణ మద్దతు ఇచ్చారని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు రాజధానిపై జగన్ మూడు ముక్కలాట ఆడారని.. ఇప్పుడూ అదే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే చంద్రబాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్న భయం వైసీపీదని ఆరోపించారు. జాతీయస్థాయిలో చంద్రబాబుది ఓ ప్రత్యేక గుర్తింపని కొనియాడారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనేది వైసీపీ అజెండా అయితే.. చంద్రబాబుది అభివృద్ధి అజెండా అని పేర్కొన్నారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని.. చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమంటూ నిప్పులు చెరిగారు. విశాఖ రాజధాని పేరుతో వైసీపీ నేతలు భూదందా చేశారని ఆరోపించారు రామ్మోహన్ నాయుడు. త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పూర్తవుతాయని.. కేంద్రం సహకారంతో రాష్ట్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఒక పక్క అభివృద్ధి జరుగుతుంటే మరో పక్క వైసీపీ నేతలు గుంట నక్క రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆగ్రహించారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్


న్యూఢిల్లీ:జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అఖిల భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు.

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది.

విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది.భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది.అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది.ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది.భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేందప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు



విజయవాడ: ఏపీ రాజధాని అమరావతికి జగన్ పేరుతో 'మావిగన్' సరే.. పులివెందులకు అవినాశ్ పేరుతో ' అవి గొడ్డలి' అని పెట్టాల్సిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. జగన్ పేరులో గన్ ఉందని, అవినాశ్ పేరులో వినాశనం ఉందన్నారు. 'ఎంతసేపూ నరకాలి.. చంపాలి.. నాశనం చేయాలి' ఇదే వైకాపా సిద్ధాంతమని మండిపడ్డారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువేనన్నారు. మావిగన్.. ఎంతసేపూ గన్‌లు, గొడ్డళ్లేనా? ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చారు. ఇప్పుడు అమరావతి వద్దట.. మావిగన్ పెడతారట. పులివెందుల పేరు బదులు 'అవి గొడ్డలి' అని పెట్టండి. మావిగన్ అద్భుత ఆలోచనైతే.. ఐదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదు. మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం. పార్లమెంట్‌లోనూ మద్దతిచ్చాం. అమరావతి కట్టడం కేంద్రం బాధ్యత అని చెప్పాం. విభజన హామీలు నెరవేర్చాలని చెప్పాం. అమరావతికి పూర్తి మద్దతిస్తున్నాం. నన్ను కూటమికి దత్తపుత్రిక అంటున్నారు. పచ్చకామెర్లు వచ్చినవాడికి లోకమంతా పచ్చగా ఉంటుందట. జగన్ మాత్రం భాజపాకి దత్తపుత్రుడు. ఆయన మోదీతో అక్రమ పొత్తు పెట్టుకున్నారు. వీళ్లు అలా చేశారు కాబట్టి.. అందరూ అలాగే ఉంటారనుకోవడం పొరపాటు. మేం వైఎస్సార్ ఐడియాలజీకి నిజమైన వారసులం. వైఎస్సార్ పేరు వాడుకునే హక్కు ఎవరికీ లేదు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. తన కన్నతల్లి వైఎస్ విజయమ్మకు శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గతంలో నిండు అసెంబ్లీలో తన తల్లి వైఎస్ విజయమ్మను బొత్స సత్యనారాయణ అవమానించారని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని నాడు చులకన చేసి మాట్లాడి.. విజయమ్మను నిండు సభలో ఆయన కంటతడి పెట్టించారని చెప్పారు. ఆ తర్వాత విజయమ్మ ఇంటికి వచ్చి చాలా బాధపడ్డారని వైఎస్ షర్మిల గుర్తు చేసుకున్నారు. అమ్మను ఇంతగా బాధపెట్టిన బొత్స సత్యనారాయణకు ఇలా జరగాల్సిందేనని పేర్కొన్నారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువే అని అన్నారు. శుక్రవారం అనంతపురంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని కోరుతూ సీపీఐ పాదయాత్ర చేపట్టింది. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ పాదయాత్రలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పాల్గొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో ఏనాడూ అక్రమ పొత్తు పెట్టుకునే పరిస్థితి తమకు లేదని కుండ బద్దలు కొట్టారు. తమది కాంగ్రెస్ పార్టీ అని.. ఇది వైఎస్ఆర్ లెగసీతో ఉన్న పార్టీ అని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఐడియాలజీతోపాటు ఆయన లెగసీని తాము మోస్తున్నామన్నారు. మీలాగ మత పిచ్చి బీజేపీకి మద్దతు ఇస్తున్న వాళ్లం తాము కాదని చెప్పారు. వైఎస్ఆర్ ఐడియాలజీకి నిజమైన వారసులం తామేనని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

ఉత్తేజిత దినపత్రిక


# వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమం

**తిరుపతి స్టాఫ్ రిపోటర్ ఉత్తేజిత ఏప్రిల్ 10.**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ మార్గదర్శకత్వంలో తిరుపతి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నందు వడదెబ్బ నివారణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది బస్టాండ్ లో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు మరియు అక్కడ వేచి ఉన్న ప్రయాణికులకు సూర్యా ఘాతం (వడ దెబ్బ )గురించి అవగాహన కల్పించారు. అధికారులు మాట్లాడుతూ వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బప్రమాదం పెరుగుతుందని బయట పనిచేసే కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉపయోగించే విధానాన్ని డెమోన్స్ట్రేషన్ నిర్వహించి అక్కడ ఉన్న ప్రజలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. బస్టాండ్ ఆవరణంలో కూలింగ్ ఏరియాస్, తాగునీటి సదుపాయం, ఓఆర్ఎస్ కార్నర్ పాయింట్లు ఏర్పాటు చేయాలని డి ఎం హెచ్ ఓ సూచించారు. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు 1 ఎండలో బయటకు వెళుతున్నప్పుడు టోపీ, రుమాలులేదా గొడుగు ఉపయోగించాలి. 2. తేలికపాటి కాటన్ దుస్తులు ధరించాలి. 3. దాహం లేకపోయినా తరచూ నీరు త్రాగాలి 4. ఓ ఆర్ ఎస్ ద్రావణం, నిమ్మరసం, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి 5. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయట పనులు మానుకోవాలి. వడదెబ్బ లక్షణాలు: తలనొప్పి, తల తిరగడం, అధిక శరీర ఉష్ణోగ్రత, వాంతులు, అలసట, చమటలు ఆగిపోవడం, అపస్మారక స్థితి. ఒకవేళ ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా కండక్టర్లు, డ్రైవర్లు మరియు ప్రజలకు వడదెబ్బ పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యం అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి పి. ఓ. డాక్టర్ రెడ్డి ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సెల్వియా, డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, డీఎస్ఓ డాక్టర్ జితేంద్ర ఆర్టీసీ రీజనల్ మేనేజర్, కంట్రోలర్, యూపీహెచ్సీ వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్సీడీ సిబ్బంది మరియు ఐ డి ఎస్ పి పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు .

# బీసీల హక్కుల కోసం ఆమరణ దీక్ష చారిత్రాత్మకం..



**?మంగళగిరి దీక్షను విజయవంతం చేయండి...**

**బిసి కుల నాయకులు, వై హెచ్ పి సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్..**

**బోడె రామచంద్ర యాదవ్ ధర్మదీక్షకు పూల వెంకటాద్రి యాదవ్ సంపూర్ణ సంఘీభావం..**

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 10.**

బీసీల ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఈ నెల 11న మంగళగిరిలోని పూలే భవన్‌లో చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షకు బీసీ నాయకులు మరియు వై హెచ్ పి సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

?ఈ సందర్భంగా పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ.. "బీసీల ఉనికిని కాపాడేందుకు బోడె రామచంద్ర యాదవ్ చేస్తున్న ఈ పోరాటం అభినందనీయం. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో, ఉద్యోగాల్లో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ న్యాయబద్ధమైనది. బీసీ రక్షణ చట్టం అమలు చేయడం ద్వారానే వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టవచ్చు" అని పేర్కొన్నారు.

?అనంతరం ఆయన మాట్లాడుతూ, సమగ్ర కుల గణన జరగాలని, బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించి వెనుకబడిన కులాల ఆర్థిక పురోగతికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయింపు వంటి డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఈ యుద్ధంలో తామంతా సైనికుల్లా అండగా ఉంటామని స్పష్టం చేశారు. మంగళగిరిలో జరిగే ఈ దీక్షకు బీసీ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు మరియు బీసీ సోదరులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి బోడె రామచంద్ర యాదవ్ కి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీల ఐక్యతతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పూల వెంకటాద్రి యాదవ్ పునరుద్ఘాటించారు.

# రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ కు భూమిపూజ... ఎమ్మెల్యే గిత్త

**- ప్రజలకు వైద్య సేవలు అందించాలి...**

**- అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**- బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్**



-: గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య వైద్యాధికారులకు సూచించారు. మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో రూ. 36 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న హెల్త్ సెంటర్ కు ఎమ్మెల్యే గిత్త జయసూర్య భూమి పూజ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కు ప్రభుత్వ శాఖల అధికారులు ..టిడిపి మండల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం పై అంగన్వాడీ కార్యకర్తను అడిగి ఆరా తీశారు. మామ్.. శ్యామ్ ఎంతమంది పిల్లలు ఉన్నారా... టేక్ హోమ్ రేషన్ ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్) ద్వారా లక్ష్మాపురం మరియు గణపురం గ్రామానికి చెందిన బొబ్బటి జయరాం రెడ్డి కి రూ.47726/- సలీం భాష కి రూ. 25000/- శంకరమ్మ కి రూ 42000/- మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, ఎంపీడీవో సుమిత్రమ్మ, టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు గోవిందు , షమీన్ , రామకృష్ణ, మద్దిలేటి గౌడ్, బుస గౌడ్, టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి నివారణకు ప్రత్యేక చర్యలు...!



**- పట్టణంలో త్రాగునీటి సమస్య తలెత్తనీయం**

**- పైపులైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 10 -**

: పట్టణంలో ని వివిధ కాలనీలో వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తినీయకుండా ప్రత్యేక నివారణ చర్యలు తీసుకున్నట్లు నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి తెలిపారు . శుక్రవారం పట్టణంలో వివిధ కాలనీలను ఆయన పరిశీలించారు. నీటి సమస్య లేకుండా హాజీనగర్ ,సాయిబాబా పేట ,బాలవేంకట గోడౌన్ బ్యాక్ సైడ్ , హౌసింగ్ బోర్డు ,గ్యాస్ ఆఫీస్ లైన్ లో కొన్ని లైన్స్ కు నూతనంగా బోర్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది ఆ ఏరియా నీటి సమస్య లేకుండా తీరుతుంది మున్సిపల్ కమిషనర్ తెలిపారు .పట్టణంలో వేసవి కాలంలో అన్ని కాలనీలలో నీటి సమృద్ధిగా ,నీటి సరఫరా జరిగేలా చూడాలని డీఈ నాసిర్, ఏఈ దినేష్ కుమార్ ను ఆదేశించారు . కాలనీలో కొళాయిలకు నీటి సరఫరా చేసినపుడు వాటర్ మాన్ అన్ని లైన్స్ కు వాటర్ సరఫరా వెతుందో లేదో చెక్ చేసుకోవాలి అని సూచించారు. ఏదైనా నీటి సమస్య ఉంటే కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు తెలిపితే వెంటనే స్పందించి కంప్లైంట్ క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు.

# మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !-

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదించేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్దత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ

స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా

చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్తపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్మెలాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల ది

వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా పరిష్కార వేదిక..!

**- అల్లూరు గ్రీవెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే**






**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 10**

-: గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు వివిధ సమస్యలపై గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అధికారులకు సూచించారు. శు క్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలు సమర్పించారు. అనంతరం కార్యకర్తే అధినేత కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో సమావేశాన్ని గ్రామంలో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీకి మార్గదర్శకులు కార్యకర్తలేనని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచే కర్యకర్తలే పార్టీకు నిజమైన పట్టు కొమ్మలని అన్నారు. పార్టీ అధిష్ఠానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మై టీడీపీ యాప్‌లో పార్టీ నిర్దేశించిన అంశాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అన్నారు.

# సేవా రంగంలో ఆదర్శం 'రావణ మిత్రబృందం'

## 150 మంది రక్తదాతలకు సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్ పంపిణీ

**రేణిగుంట, ఉత్తేజిత ఏప్రిల్ 10:**





తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలో గత పది సంవత్సరాలుగా రావణ మిత్రబృందం నిర్వహిస్తున్న సామాజిక సేవలు నేడు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. కేఎల్‌ఎం హాస్పిటల్ ఆటో యూనియన్ మరియు రేణిగుంట బస్టాండ్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు, రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.ఆర్. రావణ నేతృత్వంలో ఈ మిత్రబృందం నిరంతరాయంగా సామాజిక బాధ్యతలను నెరవేరుస్తోంది.రక్తదాతలకు గుర్తింపు:ఈ మిత్రబృందం ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని డొనేట్ చేసిన 150 మందికి పైగా రక్తదాతలకు ఈరోజు సర్టిఫికెట్లను మరియు వాటర్ బాటిళ్లను బహుమతిగా అందజేశారు. ఈ రక్తాన్ని ఎస్.వి.బి.సి బ్లడ్ బ్యాంక్ వారికి అందజేయగా, దాతల సేవలను గుర్తిస్తూ వారు మంజూరు చేసిన సర్టిఫికెట్లను రావణ మిత్రబృందం పంపిణీ చేసింది.

**సొంత ఖర్చుతో ఇన్సూరెన్స్:**

కేవలం రక్తదానానికే పరిమితం కాకుండా, ఆటో డ్రైవర్ల క్షేమం కోసం వి.ఆర్. రావణ తన సొంత ఖర్చులతో డ్రైవర్లందరికీ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ (ప్రమాద భీమా) సౌకర్యాన్ని కల్పించి, ఆ పత్రాలను అందజేసి వారి కుటుంబాలకు భరోసానిచ్చారు.

**?ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ప్రశంసలు:**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి, రక్తదాన విశిష్టత గురించి ప్రసంగించారు. "రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, ఒక వ్యక్తి ఇచ్చే రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని" ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ప్రతి ఏటా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రావణ మిత్రబృందం చేస్తున్న నిరుపమాన సేవలను ఆయన కొనియాడారు.

**కృతజ్ఞతలు:**

వి.ఆర్. రావణ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం తన ఆసుపత్రి సౌజన్యంతో ఎంతోమందికి నాణ్యమైన వైద్యం అందించి బాగుపరిచారని, ఈ సహాయ సహకారాలు నిరంతరం కొనసాగాలని కోరుతూ ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో వి.ఆర్. రావణతో పాటు మిత్రబృందం సభ్యులైన వి.ఆర్. గౌతమ్, శివాజీ, నాగరాజు రెడ్డి, ఇంద్రజిత్, వి.ఆర్. దేవాంతకన్, ముని రెడ్డి, జ్యోతి నగర్ సురేష్, కాంగ్రెస్ లీడర్ చిరంజీవి, ఎం.జి. రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా గత పదేళ్లుగా సాగుతున్న ఈ సేవా యజ్ఞంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిర్ణీత గడువులో రైతులు పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలి

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ మేనేజర్ కే.జలజ కుమారి.

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ సంబంధించిన రైతులందరూ నిర్ణీత గడువు లోపల పంట అప్పులకు వడ్డీలు మాత్రమే చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ మేనేజర్ కే.జలజ కుమారి శుక్రవారం రోజున తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుగ్గలి రైతులు ఏప్రిల్ 15 నుండి 24 తేదీ, మామిళ్ళకుంట రైతులు ఏప్రిల్ 27 నుండి మే 2వ తేదీ,గిరిగెట్ల రైతులు మే 4 నుండి మే 11వ తేదీ,అమీనాబాద్ రైతులు మే 12 నుండి మే 15వ తేదీ, చెన్నంపల్లి రైతులు మే 16 నుండి మే 22 తేదీ,రామలింగయ్యపల్లి రైతులు మే 25 నుండి జూన్ 2వ తేదీ,కే.పీ గుడిసెలు రైతులు జూన్ 3 నుండి జూన్ 6వ తేదీ,డి.సీ కొండ రైతులు జూన్ 8 నుండి జూన్ 11వ తేదీ,జి.జి రాళ్ల రైతులు జూన్ 12 నుండి జూన్ 18వ తేదీ,శభాష్ పురం రైతులు జూన్ 19 నుండి జూన్ 26 తేదీ,పీ.సీ కొండ రైతులు జూన్ 29 నుండి జూలై 2వ తేదీలలో వడ్డీలు చెల్లించి పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు.బ్యాంకు వారు ఇచ్చిన తేదీలలో మాత్రమే ఆ గ్రామాలకు సంబంధించిన పంట అప్పులు రెన్యువల్ చేయబడతాయని,నిర్ణీత గడువులో రాని రైతులు జులై నెలలో పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు. రెన్యువల్ కొరకు వచ్చే రైతులు రైతులకు సంబంధించిన ఒరిజినల్ 1బి, ఆధార్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను ఒకరోజు ముందుగా బ్యాంకు నందు అందజేయాలని ఆమె తెలియజేశారు. రైతులందరూ గ్రామాలకు కేటాయించిన తేదీలలో పంటల అప్పులను రెన్యువల్ చేసుకుని బ్యాంకు సిబ్బందికు సహకరించాలని బ్యాంకు మేనేజర్ కే.జలజ కుమారి తెలియజేశారు.

# శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం..

## లబ్ధిదారులకు శుభవార్త తెలిపిన తుడా చైర్మన్ మరియు వైస్ చైర్మన్

**తిరుపతి ఉత్తేజిత ఏప్రిల్ 10.**



దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్య ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది.శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కావడంతో ఆ ప్రాంత వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తుడా వైస్ చైర్మన్ ఆర్ గోవింద రావు,తిరుపతి అర్బన్ జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి గ్రామస్తులు మరియు రైతులు మాట్లాడుతూ, తమ చిరకాల వాంఛను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి మరియు శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం.లబ్ధిదారులకు శుభవార్త తెలిపిన తుడా ఛైర్మన్ మరియు వైస్ చైర్మన్.దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్య ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది.శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కావడంతో ఆ ప్రాంత వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో తుడా వైస్ చైర్మన్ ఆర్ గోవింద రావు,తిరుపతి అర్బన్ జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి గ్రామస్తులు మరియు రైతులు మాట్లాడుతూ, తమ చిరకాల వాంఛను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి మరియు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి, జాయింట్ కలెక్టర్ మరియు తుడా వైస్ ఛైర్మన్ శ్రీ ఆర్. గోవింద రావు కి గ్రామస్తులు ఘనంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:గత 40-50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్యకు నేటితో పరిష్కారం లభించింది.తుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరిస్తానన్న మాటను నిలబెట్టుకోవడం చాలా సంతోషంగా ఉంది.తిరుపతి టౌన్, రూరల్ మరియు రేణిగుంట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 8 గంటల నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఎటువంటి అవకతవకలు లేకుండా, పారదర్శకంగా హక్కు పత్రాలు అందజేస్తున్నామని తెలియజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువనేత నారా లోకేష్ చొరవతో, అధికారులు పురపాలక శాఖ,రెవెన్యూ మంత్రులు, కలెక్టర్ మరియు తుడా వైస్ చైర్మన్ తుడా అధికారుల సమన్వయం తోనే ఈ ప్రక్రియను ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు.

లబ్ధిదారులపై ఆర్థిక భారం పడకుండా ఉండాలని, సుమారు 16 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజును ప్రభుత్వమే భరిస్తోంది. ప్రజలు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.రెండు సెంట్ల లోపు భూమి ఉన్న సుమారు 900 మంది పేదలకు, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో రెండు సెంట్ల భూమిని ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. శెట్టిపల్లిని ఒక మెగా టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ మరియు స్మశాన వాటిక వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ఏళ్ల నాటి శెట్టిపల్లి వాసుల కల నేడు సాకారమైంది. భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ రిజిస్ట్రార్ నీరజ,తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, సీపిఓ దేవికుమారి,ఎస్ ఈ రవీంద్రయ్య, అర్బన్ తహసిల్దార్ సురేష్ బాబు,జేపిఓ వాసుదేవ నాయుడు, ఏపీఓ లు, తుడా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యంగా ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి, జాయింట్ కలెక్టర్ మరియు తుడా వైస్ ఛైర్మన్ ఆర్. గోవింద రావు కి గ్రామస్తులు ఘనంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:గత 40-50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూముల సమస్యకు నేటితో పరిష్కారం లభించింది.తుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరిస్తానన్న మాటను నిలబెట్టుకోవడం చాలా సంతోషంగా ఉంది.తిరుపతి టౌన్, రూరల్ మరియు రేణిగుంట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 8 గంటల నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఎటువంటి అవకతవకలు లేకుండా, పారదర్శకంగా హక్కు పత్రాలు అందజేస్తున్నామని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువనేత నారా లోకేష్ చొరవతో, అధికారులు పురపాలక శాఖ,రెవెన్యూ మంత్రులు, కలెక్టర్ మరియు తుడా వైస్ చైర్మన్ తుడా అధికారుల సమన్వయం తోనే ఈ ప్రక్రియను ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు.లబ్ధిదారులపై ఆర్థిక భారం పడకుండా ఉండాలని, సుమారు 16 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజును ప్రభుత్వమే భరిస్తోంది. ప్రజలు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.రెండు సెంట్ల లోపు భూమి ఉన్న సుమారు 900 మంది పేదలకు, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో రెండు సెంట్ల భూమిని ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. శెట్టిపల్లిని ఒక మెగా టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ మరియు స్మశాన వాటిక వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ఏళ్ల నాటి శెట్టిపల్లి వాసుల కల నేడు సాకారమైంది. భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రిజిస్ట్రార్ నీరజ,తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, సీపిఓ దేవికుమారి,ఎస్ ఈ రవీంద్రయ్య, అర్బన్ తహసిల్దార్ సురేష్ బాబు,జేపిఓ వాసుదేవ నాయుడు, ఏపీఓ లు, తుడా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరనకు దాతలు శ్రీ వై. శంకరరావు,

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



ఏప్రిల్ 10వ తేదీన అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాములవారి భక్తుల భక్తుల సౌకర్యార్థం కొరకు నిర్వహించిన నిత్య అన్నదాన వితరణకు గుంటూరు వారు విరాళం రూ. 1,00,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని శ్రీశైల దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి వై. సతీష్ మల్లిక్‌కు అందజేశారు. దాతకు దర్శన అనంతరం తగు రశీదు, లడ్డు ప్రసాదాలు, శేషవస్త్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాములవారి జ్ఞాపికను అందజేయబడ్డాయి.

# ఆర్థిక సహాయం

**ఆత్మకూరు ఉట్టేజిత**



మృతి చెందిన వేంపెంట గ్రామ గూడెం సుదర్శనం కుటుంబానికి సింగపూర్ నాగేశ్వరరావు తరఫున 5వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మపాములపాడు:- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో గూడెం సుదర్శనం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పూలదండ వేసి, నివాళులు అర్పించారు. గూడెం సుదర్శనం కుటుంబానికి సింగపూర్ నుండి అంతర్జాతీయ సమాజ సేవకుడు ఌ వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు సంతాపాన్ని, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆయన కుటుంబానికి సింగపూర్ నాగేశ్వరరావు తరఫున 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సుదర్శనం మృతి పార్టీకి తీరని లోటని ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని ఆ కుటుంబానికి టేకూరి. రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, ముద్దపాటి ప్రసాద్, నెత్తికొప్పుల రత్నాకర్, బోనాల భాస్కర్, సుబ్బరావు, దార జీవన్న, ఆంథోనీ, కొప్పుల సుధాకర్, కిరణ్, రాజకుమార్, ఏడింద్ల ప్రవీణ్, మాదుగుల ఏసన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా తనిఖీ

**ఆత్మకూరు ఉట్టేజిత**



ఆత్మకూరు మలేరియా సబ్ యూనిట్ కార్యాలయాన్ని సహాయక మలేరియా అధికారి శ్రీ సత్యనారాయణ గారు గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాబోయే వర్షాకాలానికి దోమల నివారణకు తగినంత మందులు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు ప్రస్తుతం ఉన్న మందులను లెక్క చూశారు రానున్న వర్షాకాలంలో ఒక ప్రణాళిక ప్రకారం సిబ్బంది పనిచేసి మలేరియా, డెంగ్యూ, బోదకాలు మొదలైన వ్యాధులను అరికట్టడంలో కృషి చేయాలని సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజు గ్రామాలను సందర్శించి మలేరియా డెంగ్యూ వ్యాధుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని నిలువ ఉన్న నీటిలో దోమల లార్వాలను పెరగకుండా ప్రజలకు సరైన అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక మలేరియా అధికారి శ్రీ సత్యనారాయణ గారు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ కృష్ణారెడ్డి గారు, ఆరోగ్య కార్యకర్తలు విశ్వనాథ్, భాస్కర్, రాజగోపాల్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సాక్షి గణపతి వద్ద కారు బోల్తా

ఉత్తేజిత శ్రీశైలం ప్రతినిధి ఏప్రిల్ 10వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానానికి మూడు కిలోమీటర్ల దూరం సాక్షి గణపతి దగ్గర జరిగిన ప్రమాదం: కొందరు భక్తులు విజయవాడ నుంచి శ్రీశైలంకి దర్శనానికి వస్తున్నారు సాక్షి గణపతి వద్ద కారు బ్రేక్ ఫెయిల్ అయ్యి డివైడర్ ని ఢీకొని బోల్తా పడడంతో శ్రీశైల దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది వెంటనే వారిని రక్షించారు చిన్నచిన్న గాయాలతో బయటపడ్డారు వెంటనే స్పందించిన 108 సిబ్బంది గాయాలైన వారిని సున్నిపెంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు

# శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం...

**ఆత్మకూరు ఉట్టేజిత**

ఈరోజు ఆత్మకూరు పట్టణంలోని ౚ౦ ఫంక్షన్ హాల్‌లో మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి గారి అధ్యక్షతన ఆత్మకూరు,వెలుగోడు మండలాల సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు మరియు ఆత్మకూరు టౌన్ కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం జరిగింది.ప్రజా ప్రతినిధుల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆత్మకూరు, వెలుగోడు మండలాల ప్రజా ప్రతినిధులను శిల్పా చక్రపాణి రెడ్డి గారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవలందించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.భవిష్యత్‌లో కూడా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సన్మానితులైన కౌన్సిలర్లు,సర్పంచ్‌లు,వార్డు సభ్యులు తమకు అందించిన గౌరవానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి గారు మరియు పట్టణ,మండల అధ్యక్షులు,వైఎస్ఆర్ సీపీ నాయకులు,మహిళా నాయకురాళు ్లు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# బేతంచెర్ల లో వైసిపి నుండి టిడిపిలోకి చేరిక

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



:మండల పరిధిలోని ఎంబాయ్ గ్రామానికి చెందిన వెంకటేష్,వెంకట రాముడు,జి వెంకటేశ్వర్లు,వై రాజు,జి.లాజర్, జయరాజు ,ఏ.వెంకటేష్, బాలస్వామి,సుమారు 20 కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు శుక్రవారం గ్రామ నాయకులు నాగ విజయప్ప,ఈశ్వరప్ప ఆధ్వర్యంలోమాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి సుజాతమ్మ,టిడిపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.టిడిపి పార్టీ అన్ని వర్గాల ప్రజలకు ఆదరిస్తుందని కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

# ఒక యుద్ధం..అనేక చేదు అనుభవాలు !



ట్రంప్, నెతన్యాహులు కలసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷– నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహ్రైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్మూజ్ ?

జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది. కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్మూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

### సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్: అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్-అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

## పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

**ర్మూజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి**



న్యూఢిల్లీ: 40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్ముజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ మరోసారి హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. అమెరికా, ఇరాన్‌లు బుధవారం రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించాయి. దీనిలో భాగంగా, ప్రపంచ ఇంధన సరఫరాలను పునరుద్ధరించేందుకు వీలుగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయానికి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మద్దతు తెలిపారు. అయితే లెబనాన్‌తో కాల్పుల విరమణ ఉండదని చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. పది నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని ప్రలు ప్రాంతాలపై సుమారు 100 ఎయిర్ స్టైక్స్ర చేసింది. ఈ దాడుల్లో దాదాపు 180 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. 837 మంది గాయాల పాలయ్యారు. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే కావడం గమనార్హం. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్.. హోర్ముజ్ జలసంధిని తిరిగి మూసేసింది. మెరికా- ఇరాన్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో హిజ్బుల్లాను చేర్చలేదని పేర్కొంటూ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న సైనిక చర్యకు ట్రంప్ మద్దతు తెలిపారు. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యను ఒప్పందం నుంచి ఎందుకు మినహాయించార'ని ప్రశ్నించగా.. 'హిజ్బుల్లా కారణంగానే లెబనాన్‌ను ఒప్పందంలో చేర్చలేదు.

## పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

### ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా-మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత

**కాల్పుల విరమణ ..రాజకీయ వైఫల్యం**

**ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ విమర్శలు**

టెలిఅవీవ్: యుద్ధ లక్ష్యాలను సాధించడంలో ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు విఫలమయ్యారని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఆక్షేపించారు. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని రాజకీయ వైఫల్యంగా అభివర్ణించారు. యుద్ధ లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు తీవ్రంగా విఫలమయ్యారని, ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ భద్రతకు ప్రమాదకరమని యైర్ లాపిడ్ పేర్కొన్నారు. 'మన చరిత్రలో ఇంతటి రాజకీయ విపత్తు ఎన్నడూ జరగలేదు. అహంకారం, నిర్లక్ష్యం, వ్యూహాత్మక ప్రణాళిక లేకపోవడం వల్ల నెతన్యాహు కలిగించిన రాజకీయ, వ్యూహాత్మక నష్టాన్ని పూడ్చడానికి మనకు సంవత్సరాలు పడుతుంది' అని ట్వీట్ చేశారు. సైన్యం తమకు అప్పగించిన పనులన్నీ పూర్తి చేసిందని, ప్రజలు కూడా అద్భుతమైన స్థైర్యాన్ని ప్రదర్శించారని, అయితే నెతన్యాహు రాజకీయంగా,

వ్యూహాత్మకంగా విఫలమయ్యారని విమర్శించారు. తాను నిర్దేశిరచుకున్న లక్ష్యాలలో దేనినీ నెతన్యాహు సాధించలేకపోయారన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్మూలించడం లేదా తీవ్రంగా దెబ్బతీయడాన్ని నెతన్యాహు యుద్ధానికి ప్రధాన లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్‌కు అస్తిత్వ ముప్పుగా అభివర్ణించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలను నిర్వీర్యం చేయాలని, ఇరాన్ పాలనను బలహీనపరచాలని, దాని మిత్ర బృందాల నెట్‌వర్క్‌ను

లక్ష్యంగా చేసుకోవాలని నెతన్యాహు లక్ష్యాలుగా పెట్టుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు దారుణంగా విఫలమయ్యారని మాజీ ప్రధాని నాఫ్తాలి బెన్నెట్ విమర్శించారు. 'నాయకత్వం మనకు భ్రమలు కల్పించింది. వారి వాగ్దానాలన్నీ ఈ రాత్రి మన మోహం మీదే పేలిపోయాయి' అని బెన్నెట్ ట్వీట్ చేశారు.

# 5 రోజులు బ్యాంకులు బంద్...

బ్యాంకుల్లో మీకు ఏదైనా పని ఉందా? కొత్త ఏడాదికి ముందు బ్యాంకుల్లో డిసెంబర్ 31 డెడ్‌లైన్స్ చాలానే ఉన్న సంగతి తెలిసిందే. ఆ పనులు చేసుకోవడానికి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉంది. అయితే ఇప్పుడు క్రిస్మస్ పండగ సహా వీకెండ్ నేపథ్యంలో వరుసగా సెలవులు వస్తున్నాయి. అంతటా వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్ ఉండగా.. ఇంకా కొన్ని ప్రాంతాల్లో 5 రోజుల వరకు సెలవులు ఉండటం గమనార్హం. క్రిస్మస్ పండగ ఈ సారి సోమవారం వచ్చింది. దీంతో ఆ రోజు డిసెంబర్ 25న దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేసి ఉంటాయి. ఇక అంతకుముందు డిసెంబర్ 23న నాలుగో శనివారం, డిసెంబర్ 24న ఆదివారంతో కలిపి దేశవ్యాప్తంగా అన్ని చోట్లా వరుసగా 3 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవన్నమాట. ఇది లాంగ్ వీకెండ్ అని చెప్పొచ్చు. అయితే కొన్ని రాష్ట్రాల్లో, కొన్ని ప్రాంతాల్లో చూసుకుంటే క్రిస్మస్ సహా స్థానిక పండగల నేపథ్యంలో 5 రోజుల వరకు బంద్ ఉన్నాయి. మరి ఈ నెలలో బ్యాంకులు ఆఖరి 10 రోజుల్లో ఎప్పుడెప్పుడు మూసివేసి ఉంటాయనే వివరాలు చూద్దాం. బ్యాంకుల్లో చాలా మందికి ఎప్పుడూ ఏదో ఒక పని ఉంటుంది. డిసెంబర్ నెలతో ఈ సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో చాలా ఆర్థిక కార్యకలాపాల కోసం బ్యాంకులతో పని ఉంటుంది. అందుకే ఏ రోజు సెలవు ఉంటుందో.. ఏ రోజు బ్యాంకు పని చేస్తుందో తెలుసుకొని దానికి అనుగుణంగా షెడ్యూల్ చేసుకోవాలి. ఇంకా కొన్ని స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి వాటి గడువు కూడా చాలా బ్యాంకుల్లో డిసెంబర్ 31తో ముగుస్తోంది. అందుకే బ్యాంకు సెలవులు ఎప్పుడెప్పుడు ఎక్కడ ఉన్నాయో ఇక్కడ చూడండి.

క్రిస్మస్ బ్యాంక్ సెలవులు.. ఎక్కడ.. ఎలా..

డిసెంబర్ 25 – సోమవారం– దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్. డిసెంబర్ 26– మంగళవారం– క్రిస్మస్ సెలబ్రేషన్స్– మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయల్లో బ్యాంకులు మూసివేసి ఉంటాయి. డిసెంబర్ 27– బుధవారం– క్రిస్మస్ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు బంద్. ఇక డిసెంబర్ 24న ఆదివారం, డిసెంబర్ 23 నాల్గవ శనివారం కాబట్టి.. ఇక్కడ 5 రోజుల వరకు సెలవులు ఉన్నాయని గమనించాలి. సమస్యలు ఎప్పుడు వస్తాయి, వాటి లక్షణాలు ఏంటి? అయితే బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ.. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు పనిచేస్తాయి. ఏటీఎం లు, డిపాజిట్ మెషీన్లు కూడా అందుబాటులో ఉంటాయి. ఏదైనా కచ్చితంగా బ్యాంకులు వెళ్లి చేసుకోవాల్సిన పనులకు మాత్రం ఆటంకం కలుగుతుంది. అందుకే.. బ్యాంక్ సెలవుల్ని బట్టి పనుల్ని షెడ్యూల్ చేసుకోవడం ఉత్తమం. ఇక వచ్చే ఏడాది కూడా జనవరి నెలలో బ్యాంకులకు చాలానే సెలవులు ఉంటాయని చెప్పొచ్చు. జనవరి 1 సహా సంక్రాంతి సెలవులు చాలా చోట్లే ఉంటాయి.



# ఇంకా పెరుగుతూనే ఉందిగా!

క్యాపిటల్ గూడ్స్ కేటగిరీ స్టాక్ తమ ఇన్వెస్టర్లకు అదిరే గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్క షేరుకు 4 షేర్లు బోనస్‌గా అందించనున్నట్లు తెలిపింది. దీంతో ఈ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి. గత 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతం పెరిగింది. 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే 350 శాతం రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.

దేశంలో మరోసారి కరోనా మహమ్మారి విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ట్రేడింగ్ లో ఒక్కసారిగా కుప్పకూలాయి. ఇవాళ ఒడుదొడుకుల్లో ట్రేడింగ్ అవుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనూ క్యాపిటల్ గూడ్స్ పరిశ్రమలో సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ ( కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. గడిచిన 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతానికిపైగా పెరిగింది. అందుకు ప్రధాన కారణం ఈ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రతిపాదించడమే. దీంతో ఈ టవర్ మేకింగ్ కంపెనీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కంపెనీలో ఒక్క షేరు ఉన్న వారికి 4 షేర్లు ఉచితంగా బోనస్‌గా లభిస్తాయి. బుధవారం, డిసెంబర్ 20వ తేదీన జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల ఇష్యూకు ప్రతిపాదన చేసింది. ఒక్క ఈక్విటీ షేరు కలిగి ఉన్న షేర్ హోల్డర్లకు నాలుగు షేర్లు ఉచితంగా అందించనుంది. అయితే అర్హత ఉన్న షేర్ హోల్డర్లకు షేర్లు కేటాయించేందుకు రికార్డు తేదీని ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని ఎక్స్చేంజీ ఫైలింగ్ లో సెపరేట్ గా తెలియజేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. మొత్తంగా 126,28,21,120 ఈక్విటీ షేర్లను బోనస్ షేర్లుగా జారీ చేయాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించింది. 2023 సెప్టెంబర్ 30 నాటికి అందుబాటులో ఉన్న కంపెనీ సెక్యూరిటీ ప్రీమియం ఖాతా నుంచి బోనస్ ఈక్విటీ షేర్లు జారీ చేస్తారు. సెప్టెంబర్ 30 నాటికి రూ. 38,450.07 లక్షల నిధులు ఉచిత నిల్వలుగా లేదా క్యాపిటలైజేషన్ కోసం అందుబాటులో ఉన్న షేర్ ప్రీమియంగా ఉంది. బోర్డ్ మీటింగ్ తేదీ నుండి 2 నెలలలోపు బోనస్ షేర్లను క్రెడిట్ చేయనుంది.



హైరిటర్న్స్.. గత 3 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ స్టాక్ 408 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడిని అందించింది. గత ఐదు సంవత్సరాలలో 353 శాతం పెరిగింది. గత సంవత్సరంలో చూసుకుంటే 5.23 శాతం పెరిగింది. 2023 లో ఇప్పటివరకు 9.91 శాతం పెరిగింది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 64.75. 52 వారాల కనిష్ట స్థాయి రూ. 36.25 గా ఉంది. గురవారం ట్రేడింగ్ లో ఈ స్టాక్ 5.78 శాతం పెరిగి రూ. 63.10 వద్ద ట్రేడ్ అవుతోంది. 5 శాతం మేర పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందించింది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 5 లక్షల పైన ఉంటుంది. అంటే రూ.4 లక్షలు లాభాలు వచ్చాయి

# 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్..



ఐనాక్స్ ఇండియా ఐపీఓ అదరగొట్టింది. గురువారం రోజున స్టాక్ మార్కెట్లలో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఐపీఓ గరిష్ఠ ధరతో పోలిస్తే ఒక్కో షేరుపై రూ.290 మేర లాభాలు అందించింది. ఆ వివరాలు తెలుసుకుందాం. ఐనాక్స్ ఇండియా ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు హై రిటర్న్స్ అందించింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయిన ఐనాక్స్ ఇండియా ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 660తో (అప్పర్ లిమిట్) తో పోలిస్తే ఏకంగా 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 949.65 వద్ద లిస్టింగ్ అయింది. అంటే ఒక్క షేరుపై ఏకంగా రూ.300 మేర లాభాలు వచ్చాయి. అయితే, మార్కెట్లలో కరోనా అనిశ్చితితో మళ్లీ కాస్త వెనక్కి తగ్గింది. ప్రస్తుతం నేషనల్ స్టాక్ ఎక్స్చేంజీలో 3 శాతం తగ్గి 921 స్థాయి వద్ద కొనసాగుతోంది. అయినప్పటికీ ఇన్వెస్టర్లకు మంచి లాభాలే అందించినట్లవుతుంది. ఐనాక్స్ ఇండియా ఐపీఓ డిసెంబర్ 14వ తేదీ నుంచి డిసెంబర్ 18 మధ్య సబ్ స్క్రిప్షన్ కు వచ్చింది. ఈ సందర్భంగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది. 61.28 రెట్లు మేర సబ్‌స్క్రిప్షన్ అయింది. క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ 147.80 రెట్లతో ముందు వరసలో ఉన్నారు. హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్, రిటైల్ ఇన్వెస్టర్స్ వరుసగా 53.20 రెట్లు, 15.3 రెట్లు సబ్ స్క్రైబ్ చేసుకున్నారు. ఐనాక్స్ ఇండియా క్రయోజనిక్ ఈక్విప్‌మెంట్ తయారీలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇస్రో కోసం ట్రెయిలర్ మౌంటెడ్ హైడ్రోజన్ ట్రాన్స్‌పోర్ట్ ట్యాంక్ తయారు చేసిన తొలి సంస్థగా ఐనాక్స్ ఇండియా నిలిచింది. గత ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికంలో ఐనాక్స్ సీవీఓ కంపెనీ బలమైన ఫలితాలను ప్రకటించింది. 17 శాతం నెట్ ప్రాఫిట్ వృద్ధితో రూ.152.7 కోట్లు లాభాలు చూపించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 23.4 శాతం పెరిగి రూ. 966 కోట్లుగా నమోదైంది. ఐపీఓ పరంగా చూసుకుంటే మార్కెట్లలో 75 –80 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అవుతుందని అంచనా వేసినా ప్రస్తుతం మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితులు ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ప్రస్తుతం ప్రాఫిట్ బుకింగ్ సెటిమెంట్ కనిపిస్తోంది. దీంతో ఈ షేర్లు పడిపోతున్నాయని చెప్పవచ్చు. ఎన్ఎస్ఈలో ఇవాళ్టి ట్రేడింగ్ లో చూస్తే లిస్టింగ్ ప్రైస్ రూ.660గా ఉంది. అలాగే ఇంట్రాడే హై వాల్యూ రూ.979 స్థాయిని తాకింది. ప్రాఫిట్ బుకింగ్స్ తో ఒక స్థాయిలో రూ.855.10 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని మళ్లీ రూ.921 స్థాయికి చేరింది. ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది.

# డబ్బు ఆదా చేయొచ్చు!

డిసెంబర్ నెల చివరికి వచ్చేశాం. కొద్ది రోజుల్లోనే 2023 కు బై బై చెప్పేసి 2024 లోకి అడుగుపెట్టనున్నాం. కొత్త ఏడాదిలో తాము చేయాలనుకుంటున్న పనులు , ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకుంటారు చాలా మంది. అలాగే గత సంవత్సరంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగాలను భావిస్తారు. ఇది ఆర్థిక అంశాల్లో చాలా ముఖ్యమైన అంశం. అందుకే కొత్త ఏడాదిలో ఆర్థిక ప్రణాళిక సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. పెట్టుబడులను సమీక్షించుకుంటూ కొత్త పెట్టుబడులు, ఇతర అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొత్త ఏడాది మొత్తం ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. అందుకు కార్యాచరణ మూడు భాగాలుగా ఉంటుంది. అందులో మొదటిది తప్పనిసరిగా తీసుకోవలసిన జాగ్రత్తలు. రెండోది పెట్టుబడి మార్గాల్లో రాబడి సమీక్షించుకోవడం. మూడోది పెట్టుబడి లేదా ఖర్చుల సమతౌల్యం చూసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ జాగ్రత్తల్లో మొదటి ముఖ్యమైన అంశం ఇన్సూరెన్స్. తగినంత జీవిత బీమా, ఆరోగ్య బీమా అనేది కచ్చితంగా ఉండాలి. ఈ విషయంలో ఎలాంటి ఏమరపాటు ఉండకూడదు. చాలా మంది ఇన్సూరెన్స్ భవిష్యత్తులో ఎప్పుడైనా అవసరం అనిపిస్తే తీసుకోవచ్చు లే అని వాయిదా వేస్తూంటారు. ఇది సరైన ఆలోచన కాదు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ఏటా పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. అలాగే కొన్ని రకాల వ్యాధులకు బీమా కవరేజ్ వెంటనే అమల్లోకి రాదు. అందువల్ల అవసరాలకు సరిపోయే బీమా వెంటనే తీసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ లో మరొక ముఖ్యమైన విషయం.. జీవిత భాగస్వామికి, ముఖ్యమైన వారికి మన పెట్టుబడి వివరాలపై అవగాహన ఉండాలి. ఏదైనా అనుకోని విపత్తు జరిగితే ముఖ్యమైన వివరాలు సులభంగా అందేలా చూసుకోవాలి.

పెట్టుబడి మార్గాల రాబడి సమీక్ష... పెట్టుబడి మీద రాబడిని అర్థం చేసుకోవడానికి వివిధ కొలమానాలు ఉంటాయి. వాటిలో ముఖ్య మైనవి మొత్తం రాబడి , వార్షిక వృద్ధి, ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్. అన్ని పెట్టుబడి మార్గాలకు ఒకే కొలమానాన్ని వాడలేము. ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు మొత్తం రాబడి, వార్షిక ప్రీమియంకు ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, మ్యూచువల్ ఫండ్స్‌కు ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్ అనే కొలమానాలను ఉపయోగించాలి. మార్గంలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి చేస్తే అవి ఏడాది దాటిన తర్వాత నుంచిగా గణించాలి.

# కరోనా సోకి బాలికకు మాట పడిపోయింది!



కొవిడ్ వైరస్ సోకి తగ్గినా ఆ తర్వాత అనేక వ్యాధులకు కారణం అవుతుందని ఇప్పటికే ఎన్నోసార్లు రుజువు అయింది. కరోనా అనంతర సమస్యలతో ఏళ్లు గడిచినా ఇప్పటికీ ఎంతో మంది బాధ పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ ఘటన మానవాళిని మరోసారి భయపెడుతోంది. కరోనా సోకిన ఓ బాలికకు మాట పడిపోవడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. ఎలా జరిగింది. ప్రస్తుతం ఆ బాలిక పరిస్థితి ఎలా ఉందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కరోనా మహమ్మారి. 2019 లో తొలిసారి వెలుగులోకి వచ్చిన ఈ వైరస్.. ప్రపంచం మొత్తాన్ని అతలాకుతలం చేసింది. కరోనాకు పుట్టినిల్లుగా భావిస్తున్న చైనా నుంచే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని అనేక ప్రపంచ దేశాలు, సంస్థలు ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పాయి. అయినా ఈ ఆరోపణలను చైనా ఖండిస్తూనే వస్తోంది. మరోవైపు.. కరోనా మహమ్మారి వచ్చి కోలుకున్న తర్వాత కూడా ఎన్నో ఆరోగ్య సమస్యలు బాధితులను వెంటాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే కొంతమంది కొవిడ్ సోకి చనిపోగా.. మరికొందరు కొవిడ్ అనంతర సమస్యలతో మృతి చెందిన వారు కూడా ఉన్నారు. ఇక కరోనా సోకి తగ్గిన తర్వాత వచ్చే కొన్ని వ్యాధులు దీర్ఘకాలికంగా ఉంటాయని పలు సంఘటనల ద్వారా తెలుస్తోంది. కరోనా సోకిన ఓ 15 ఏళ్ల బాలికకు గొంతు పోయిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రంలో ఈ సంఘటన జరిగింది. కొవిడ్ సోకడం వల్ల 15 ఏళ్ల బాలికకు మాట పడిపోయింది. ఈ ఘటన వెలుగు చూడటం స్థానికంగానే కాకుండా యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి చేసింది. కొవిడ్‌కు కారణమైన సార్స్‌కోవ్ 2 వైరస్.. మానవుల నాడీ మండలాన్ని దెబ్బ తీస్తుందని చెప్పడానికి ఇదే సంకేతమని మసాచుసెట్స్ కన్ను, చెవి ఆస్పత్రి డాక్టర్లు వెల్లడించారు.

మసాచుసెట్స్‌కు చెందిన ఓ 15 ఏళ్ల బాలికకు గతంలో కొవిడ్ వైరస్ సోకింది. అయితే కొన్ని రోజులపాటు ఇంట్లోనే చికిత్స తీసుకున్నా ఆ బాలికకు వైరస్ తగ్గలేదు. దీంతో 13 వారాల తర్వాత శ్వాస కోశ సమస్యలతో ఆస్పత్రిలో చేరింది. దీంతో ఆ బాలికను పరీక్షించిన డాక్టర్లు సంచలన విషయాన్ని కనుగొన్నారు. ఆమెకు వివిధ టెస్ట్‌లు నిర్వహించిన డాక్టర్లు ఆ బాలిక స్వరపేటికలో రెండు స్వర తంత్రులూ నిస్తేజమై గొంతు సంబంధ పక్షవాతం వచ్చినట్లు కనుగొన్నారు. ఈ ఘటన డాక్టర్లనే ఆశ్చర్యపరిచింది. దీంతో ఆ బాలిక గొంతుకు డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. గొంతుకు రంధ్రం చేసి ఒక గొట్టాన్ని ఏర్పాటు చేసి ఊపిరి ఆడేటట్లు చేశారు. ఇలా గొంతులో గొట్టం ద్వారా శ్వాస తీసుకోవలసిన పరిస్థితి 13 నెలలపాటు కొనసాగిందని డాక్టర్లు వెల్లడించారు.

# మనదే తప్పు



పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఇక మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం అవినీతి ఆరోపణలతో జైలు శిక్ష అనుభవిస్తుండగా.. మరో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ఎన్నికల శంఖారావాన్ని మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే గత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంపై నవాజ్ షరీఫ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇమ్రాన్ సర్కార్ అనుసరించిన విధానాల కారణంగానే ప్రస్తుతం ప్రపంచ దేశాలు, సంస్థల ముందు పాకిస్థాన్ అడుక్కుతింటోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఆర్థిక సంక్షోభంతో దాయాది దేశం పాకిస్థాన్ పతనం అంచున నిలిచింది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడంతో అడుక్కుతినే పరిస్థితికి వచ్చింది. అప్పు కోసం ప్రపంచ దేశాలను, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ – ఐఎంఎఫ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. ఇక పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. అయితే ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకు పాక్ ప్రభుత్వం ప్రజలపై భారీగా పన్నులను పెంచేసింది. విద్యుత్, గ్యాస్, ఇంధన ధరలను భారీగా పెంచింది. ఇక గత కొన్ని సంవత్సరాలుగా లండన్ వెళ్లిన పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్.. ఎన్నికల వేళ మళ్లీ స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ క్రమంలోనే తోషఖానా కేసులో దోషిగా తేలి మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితం అనుభవిస్తుండటం తో ఎన్నికల ప్రచారంలో నవాజ్ షరీఫ్ దూసుకెళ్తున్నారు. మరోసారి పాక్ ప్రధాని పదవిని దక్కించుకోవాలని అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్‌ను ఉద్దేశించి నవాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభానికి భారత్, అమెరికా కారణం కాదని.. పాకిస్థాన్ ప్రభుత్వమే కారణమని తెలిపారు. పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ నవాజ్ షరీఫ్ ఈ వాఖ్యలు చేశారు. గతంలో 1993, 1999, 2017 లో పాకిస్థాన్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ పనిచేశారు. ప్రస్తుతం మరోసారి ప్రధాని కావాలని ఎన్నికల బరిలోకి దిగారు. ఇవాళ పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితికి భారత్, అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ కారణం కాదని నవాజ్ షరీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి పాక్‌ను పాకిస్థాన్ తగలబెట్టుకుందని తెలిపారు. 2018 లో పాక్ సైన్యం రిగ్గించే చేయడం ద్వారా పాకిస్థాన్‌లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంచలన ఆరోపణలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం వల్లే పాకిస్థాన్ ప్రజలకు కష్టాలు వచ్చాయని.. అదే ఆర్థిక పతనానికి కారణం అయిందని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ఇక పాక్ సైన్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినప్పటికీ చట్టబద్ధత కల్పిస్తారని పాకిస్థాన్ న్యాయవ్యవస్థ పైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరోవైపు.. భారత్‌తో తాను మెరుగైన సంబంధాలను మెరుగుపరుచు కోవాలని అనుకున్నట్లు.. ఇటీవల నవాజ్ షరీఫ్ తెలిపారు. 1999 కార్గిల్ యుద్ధం తనకు తెలియకుండా జరిగిందని నవాజ్ వ్యాఖ్యానించడం ఇరు దేశాల మధ్యే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాను పాక్ ప్రధానిగా ఉన్న హాయాంలోనే ఇద్దరు భారత ప్రధానులు అటల్ బిహారీ వాజ్‌పేయ్, నరేంద్ర మోదీలు పాకిస్తాన్ సందర్శించిన విషయాన్ని నవాజ్ షరీఫ్ ఇటీవల గుర్తు చేశారు.


# వీసాల రెన్యూవల్ ఇక నుంచి అమెరికాలోనే!

హెచ్1 బీ వీసాదారులకు అమెరికా గుడ్‌న్యూస్ చెప్పింది. ఇక నుంచి హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం.. వీసాదారులు తమ స్వదేశానికో లేక విదేశాలకో వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి అమెరికాలోనే హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్‌కు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. వివిధ దేశాల నుంచి అమెరికాలో పని చేసేందుకు వెళ్లిన వారు హెచ్? 1బీ వీసాలతో అక్కడ నివసిస్తారు. అయితే ఈ హెచ్ 1 బీ వీసాలు 3 ఏళ్ల కాలవ్యవధికి అందిస్తారు. ఆ 3 ఏళ్ల తర్వాత వాటిని మళ్లీ రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసుకునేందుకు ఇప్పటివరకు వీసాదారులు చాలా కష్టాలు పడాల్సి వచ్చేది. ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం వారి స్వదేశానికో లేక ఇతర విదేశాలకో వెళ్లి రెన్యూవల్ చేసుకునే వారు. అయితే ఇక నుంచి అలాంటి ప్రక్రియకు చెక్ పెడుతున్నట్లు అమెరికా తెలిపింది. అమెరికాలో పనిచేస్తున్న హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలోనే వాటిని రెన్యూవల్ చేసుకునేలా కొత్త నిర్ణయాన్ని ప్రకటించింది. ఇక నుంచి హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనల్లో తాజాగా మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా 20 వేల హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే వచ్చే ఏడాది జనవరిలో ఈ ప్రక్రియను అమలులోకి తీసుకు వచ్చేందుకు అమెరికా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్కు సంబంధించి ప్రస్తుతానికి విధివిధానాలపై ఎలాంటి స్పష్టత లేదని బ్లూమ్ బర్గ్ లా వెల్లడించింది. ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని పేర్కొంది. అయితే ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ ప్రక్రియకు సంబంధించి వైట్ హౌస్ అధికారులు తాజాగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలోనే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం వీసాదారులు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని సూచించారు. భారత్‌లో హెచ్ 1బీ వీసాల కోసం చాలా మంది ఎదురు చూస్తూ ఉంటారని.. వాటి కోసం భారతీయులు నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని.. ఈ నవంబరులో అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రి జూలీ స్టఫ్ట్ పేర్కొన్నారు. భారతీయులకు త్వరగా వీసాలు పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ పైలట్ కార్యక్రమంతో భారతీయులే ఎక్కువగా లబ్ధిపొందు తారని అమెరికా అధికారులు వివరించారు. గతంలో వీసా రెన్యూవల్ చేసుకునేందుకు హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. సాధారణంగా ఈ హెచ్ 1 బీ వీసాల గడువు మూడేళ్లు ఉంటుంది. దాన్ని మరో మూడేళ్లు పొడిగించుకోవడానికి హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా నుంచి స్వదేశం తిరిగిరావడమో లేక మరేదైనా దేశానికి వెళ్లి రెన్యూవల్ చేసుకోవడమే చేసుకోవాల్సి ఉండేది. గత జూన్ నెలలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించినపుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా హామీ ఇచ్చింది. దానిలో భాగంగానే తాజాగా ఈ పైలట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

# సోదరుడికి కిడ్నీ దానం చేసిన మహిళ..

ఆపదలో ఉన్న తన సోదరుడిని కాపాడటమే ఆ మహిళ చేసిన అతి పెద్ద తప్పు అయింది. కిడ్నీ పాడై అనారోగ్యంతో కొట్టు మిట్టాడుతున్న తన సోదరుడికి కిడ్నీ ఇచ్చి ఆదుకుంది అతని సోదరి. అయితే ఇదే ఆమె కాపురాన్ని కూల్చింది. తన సోదరుడికి కిడ్నీ ఇచ్చినట్లు చెప్పడంతో ఆ మహిళ భర్త విడాకులు ఇచ్చేశాడు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అయితే తన భర్త వాట్సాప్‌లోనే ట్రిపుల్ తలాక్ చెప్పడంతో ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఉత్తరప్రదేశ్‌లోని బైరియాహిలో ఓ మహిళ నివసిస్తోంది. ఆ మహిళ సోదరుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే అతనికి ఒక కిడ్నీ పూర్తిగా పాడైంది. అయితే ఆ వ్యక్తికి వెంటనే కిడ్నీ మార్పిడి చేయాలని డాక్టర్లు సూచించారు. ఆ వ్యక్తికి కిడ్నీ కొనేంత ఆర్థిక స్థోమత లేదు. పైగా కిడ్నీ ఇచ్చేవారు కూడా ఎవరూ దొరకలేదు. దీంతో ఆ బాధితుడి సోదరి తన కిడ్నీని ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. సోదరుడి బాధలు చూడలేక తన కిడ్నీ దానం చేయాలని నిర్ణయించుకుంది. దీంతో డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. ఆ మహిళ కిడ్నీని తీసి.. ఆమె సోదరుడికి విజయవంతంగా అమర్చారు. సక్సెస్‌ఫుల్‌గా ఆపరేషన్ పూర్తి కాగా.. ప్రస్తుతం ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే ఈ ఆపరేషన్ తర్వాతే అసలు ఘటన జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన సోదరుడికి కిడ్నీ దానం చేసినట్లు ఆ మహిళ.. సౌదీ అరేబియాలో పని చేస్తున్న తన భర్తకు వెల్లడించింది. ఆ విషయం విన్న మహిళ భర్త తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. ఫోన్‌లోనే తన భార్యను దూషించాడు. అనంతరం ఆ వ్యక్తి అంతటితో ఆగకుండా ఏకంగా వాట్సాప్ ద్వారా ఆ మహిళకు ట్రిపుల్ తలాక్ చెప్తూ విడాకులు ఇచ్చేశాడు. ఆ వ్యక్తి ప్రశంసించడం పోయి తిట్టడంతో ఆ మహిళ షాక్ అయింది. తనకు తన భర్త సౌదీ అరేబియా నుంచి వాట్సాప్‌లో ట్రిపుల్ తలాక్ చెప్పడంతో సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# హార్ట్‌బీట్ తేడా కొడుతుందా?



క్రమరహిత హృదయ స్పందన దీన్నే అరిథ్మియా అని కూడా పిలుస్తుంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా లేదా క్రమరహిత నమూనాలో కొట్టుకునే స్థితిని సూచిస్తుంది. హృదయ స్పందన రేటు, లయను నియంత్రించే గుండె విద్యుత్ వ్యవస్థలో భంగం ఏర్పడినప్పుడు ఇది సంభవిస్తుంది. హార్ట్‌బీట్‌లో అప్పుడప్పుడూ తేడాలు కనిపిస్తే సాధారణ విషయమే.. ఇది అంతగా ప్రమాదం ఉండదు. హృదయ స్పందనలో తరచుగా తేడాలు గుర్తిస్తే.. . గుండె సమస్యలు, అధిక రక్తపోటు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం, డ్రగ్స్ వినియోగం, జన్యుపరమైన రుగ్మతలు, హార్మోన్ల మార్పులు వంటి కొన్ని అంశాలు క్రమరహిత గుండె లయలకు కారణాలు.











హార్ట్‌బీట్‌లో తేడాకు గల కారణాలను గుర్తిస్తే.. ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది. కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు.. గుండె సక్రమంగా కొట్టుకునేలా తోడ్పడతాయి. మీ హార్ట్‌బీట్‌లో తేడాలు ఉంటే..

రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తక్కువ స్థాయి వ్యాయామాలు చేస్తే.. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏరోబిక్ వ్యాయామాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని అంటున్నారు. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇది క్రమరహిత హృదయ స్పందనను తగ్గిస్తుంది. పోషకాహారం మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ మీ గుండె ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆహారాలు.. గుండె సమస్యల ముప్పును పెంచుతాయి.

ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగా.. గుండె లయలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా , సంగీతం వినండి, నచ్చిన వ్యక్తులతో సమయం గడపండి.

ట్రిగ్గర్స్‌కు దూరంగా ఉండండి.. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్ వంటివి క్రమరహిత హృదయ స్పందనను ట్రిగ్గర్ చేస్తాయి. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె లయలో తేడాలు తీవ్రమవుతాయి. మీ గుండె సక్రమంగా ఉండాలంటే.. ఈ అలవాట్లకు దూరంగా ఉండండి.

బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.. బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. గుండెపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, క్రమరహిత హృదయ స్పందనను నిరోధించవచ్చు. అధిక బరువు దయాబెటిస్, కొలెస్ట్రాల్, గుండె లయలో తేడాల ముప్పును పెంచుతుంది.

ప్రశాంతంగా నిద్ర పోండి.. నిద్ర లేమి గుండె లయ అసాధారణతలకు దోహదపడుతుంది. రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్ర పోండి. ప్రశాంతమైన నిద్ర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజంతా తగినంత మొత్తంలో నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు. రోజూ కనీసం 2-3 లీటర్ల నీరు తాగడానికి ట్రై చేయండి.


# జుట్టు పొడిబారిందా..











శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురువుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.

గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.

గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.

మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ అందించి నిగారింపుతో కనిపించేలా చేస్తాయి.

# బరువు తగ్గడానికి ట్రై చేస్తున్నారా..? అయితే ఈ స్నాక్స్ ఆప్షన్స్ మీ కోసమే











మెడిటేరియన్ డైట్ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, గింజలు, నట్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవాలని చెబుతోంది. అదనంగా, చేపలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులు, రెడ్‌వైన్ మితంగా తీసుకోవాలని అంటున్నారు. సంతృప్త కొవ్వులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలని చెబుతోంది.

మెడిటేరియన్ డైట్ ఫాలో అయితే.. బరువు తగ్గడమే కాదు, దయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల ముప్పు కూడా తగ్గుతుందిని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గడానికి మెడిటరేనియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆలివ్స్.. మీరు మెడిటేరియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఆలివ్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఆలివ్స్‌లో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి. ఆలివ్స్‌లో గుండె ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

గ్రీక్ యోగర్ట్.. గ్రీక్ యోగర్ట్‌లో ప్రొటీన్, కాల్షియం అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ కడుపును నిండుగా ఉంచుతాయి, అతిగా తినకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. గ్రీక్ యోగర్ట్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, లో ఫ్యాట్ గ్రీక్ యోగర్ట్ తీసుకోండి. దాని రుచి, పోషకాలను రెట్టింపు చేయడానికి పండ్లు, నట్స్ యాడ్ చేసుకోండి.

హమ్మస్.. బాదం, వాల్‌నట్‌లు, పిస్తాలు హెల్తీ స్నాక్స్‌కు బెస్ట్ ఆప్షన్స్. వీటిలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. నట్స్ మీరు బరువు తగ్గడానికీ తోడ్పడతాయి. అయితే, నట్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మితంగా తీసుకోవడమే మేలు.

మెడిటరేనియన్ డైట్ యాపిల్స్, నారింజ, బెర్రీలు, ద్రాక్ష వంటి పండ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మీరు స్నాక్స్‌గా తాజా పండ్లను తీసుకోండి. డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో 70% కోకో కంటెంట్ ఉంటుంది. ఇది బెస్ట్ స్నాక్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే.. యాంటాఆక్సిడెంట్లు గుండె, హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..















మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కల్‌న్ అవుతాయి.

యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..

చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది. మీ ఆభరణాలని చింతపండు రసంలో నానబెట్టండి. తర్వాత ఓ చిన్న బ్రష్ తీసుకుని సబ్బుతో రుద్దాలి దీని వల్ల నగలు కొత్తవాటిలా మెరుస్తాయి.

నానబెట్టడం.. ముందుగా జ్యువెలరీని క్లీన్ చేయాలంటే సబ్బు నీటిలో నానబెట్టండి. ఇందుకోసం నీటిలో సబ్బుని కలిపి అందులో నానబెట్టండి. అయితే, రంగు పోతుందనేకునేవాటిని అందులో పెట్టొద్దు. బంగారు, వెండి నగల్ని మాత్రమే చేయాలి. తర్వాత చిన్న బ్రష్‌తో క్లీన్ చేయాలి. దీని వల్ల మంచి రంగుతో మెరుస్తాయి.

# మందార... షుగర్ కంట్రోల్ అవుతుందట..









మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది.

మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు.

మందారపువ్వు.. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి..దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

# విశేషంగా





మహేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తోన్న 'వారణాసి' 2027 ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. అంటే ఇంకా సంవత్సరం పైగా ఉంది. ఈ సినిమా ప్రస్తుతం జార్జియాలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ యేడాది డిసెంబర్ లోగా 'వారణాసి' షూటింగ్ పార్ట్ పూర్తవుతుందని తెలుస్తోంది. తరువాత ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ తో సాగుతుంది. మరి మహేశ్ బాబు తరువాత ఏ సినిమాలో నటించడానికి అంగీకరించారు అన్న అంశంపై ఫ్యాన్స్ తో పాటు సినీ లవర్స్ సైతం చర్చించుకుంటున్నారు. మహేశ్ తో సినిమా రూపొందించడానికి తెలుగు దర్శకులతో పాటు పలువురు పరభాషా డైరెక్టర్స్ సైతం ఆసక్తిగా ఉన్నారు. అయితే మహేశ్ మాత్రం మన తెలుగు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఓ వార్త విశేషంగా వినిపిస్తోంది. సందీప్ తెలుగువారైనా బాలీవుడ్ లోనూ తన సత్తా చాటుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి 'స్పిరిట్' అనే మూవీని రూపొందిస్తున్నారు. ఆ సినిమా కూడా వచ్చే యేడాది వెలుగు చూడనుంది. ఈ నేపథ్యంలో ఇటు మహేశ్, అటు సందీప్ ఇద్దరూ ఫ్రీ అవుతారు కాబట్టి వారి కాంబినేషన్ లోనే సినిమా ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. మహేశ్ తో సందీప్ సినిమా అనగానే ఫ్యాన్స్ లోనూ అమితాసక్తి కలుగుతోంది.

# లోక 2 సీక్వెల్..



గతేడాది మలయాళ చిత్రసీమలో సంచలన విజయాన్ని నమోదు చేసిన చిత్రం 'లోక చాప్టర్ 1: చంద్ర'. 'లోక' సినిమాటిక్ యూనివర్స్‌లో తొలి చిత్రంగా వచ్చిన ఈ ఫాంటసీ సూపర్ ఉమెన్ డ్రామా, విడుదలైన తొలి రోజే పాజిటివ్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది. వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ చిత్రానికి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. కల్యాణి ప్రియదర్శన్ 'చంద్ర' పాత్రలో మెరిసింది. నస్లెన్, టొవినో థామస్, సౌబిన్ షాహిర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. విడుదలైన మూడు రోజుల్లోనే మలయాళంలో రూ.42 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.300 కోట్ల మార్క్‌ను అందుకుని మలయాళ ఇండస్ట్రీలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇండియాలో తొలి సూపర్ ఉమెన్ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భావోద్వేగాలను సమతూకంగా చూపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'చంద్ర' పాత్రలో కల్యాణి ప్రియదర్శన్ చూపించిన యాక్షన్, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు ప్రధాన బలం అయ్యాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న కల్యాణి ఈ చిత్ర సీక్వెల్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ' లోక 2 ' స్క్రిప్ట్ పనులు కొనసాగుతున్నాయని, సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. తాను కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమై మళ్లీ 'చంద్ర' పాత్రనే పోషిస్తున్నానని స్పష్టం చేసింది.

# మళ్లీ తెరపైకి



ఒకప్పుడు తమ నటనతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన నటుడు శివాజీ, లయల జోడీ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేయబోతోంది. వీరిద్దరూ ప్రధాన పాత్రలలో నటిస్తున్న కొత్త చిత్రం 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'. ఈ సినిమా మార్చి 6న థియేటర్లలో విడుదల కానున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. కుటుంబం, పరిస్థితులు, నేరం, ఇన్వెస్టిగేషన్ అనే అంశాలతో సినిమా గ్రిప్పింగ్‌గా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఆద్యంతం వినోదంతో పాటు ఉత్కంఠను కూడా పంచేలా ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది. ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, నటుడు శివాజీనే స్వయంగా నిర్మాతగా వ్యవహరించడం. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయనే ఈ చిత్రాన్ని నిర్మించారు. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అలీ, ధన్‌రాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రంజిన్ రాజ్ సంగీతం అందిస్తున్నారు. చాలా ఏళ్ల తర్వాత శివాజీ–లయల కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

# మాస్ వార్నింగ్




టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ కెరీర్ ప్రారంభం నుంచీ వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. యూత్ లో మంచి ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్నారు. ఓవైపు హీరోగా నటిస్తూనే, మరోవైపు డైరెక్షన్ కూడా చేస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో ప్రస్తుతం 'కల్ట్' అనే సినిమా తెరకెక్కుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ అందించారు

విశ్వక్ సేన్ ఇంతకముందు తాను హీరోగా నటిస్తూ 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. ఈ క్రమంలో గతేడాది 'కల్ట్' మూవీని అనౌన్స్ చేశారు. గ్రాండ్ గా టైటిల్ పోస్టర్ లాంచ్ చేశారు. దీన్ని తెలుగు, హిందీతో పాటుగా ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఈ చిత్రానికి సంబంధించి ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. ఉన్నట్టుండి ఈ మూవీ టీజర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

'కల్ట్' మూవీ టీజర్‌ను 2026 ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు విశ్వక్ సేన్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "వార్నింగ్: మోస్ట్ వైలెన్స్ జరగబోతోంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి టీజర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. 'కల్ట్' అనేది ఇండియన్ సినిమాలో తీవ్రమైన హింసతో కూడిన ఫస్ట్ స్లాషర్ అని, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను షేర్ చేసుకున్నారు.

'కల్ట్' టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ సూటు బూటు వేసుకొని, స్టైల్ గా సిగరెట్ తాగుతూ.. చేతిలో ఒక పెద్ద గొడ్డలి పట్టుకొని కనిపిస్తున్నాడు. ఏరులై పారుతున్న రక్తాన్ని చూస్తుంటే, ఇందులో హింస ఏ రేంజ్ లో ఉంటుందో అర్థమవుతోంది. అందుకేనేమో "ఇది బొమ్మ కాదు. జోక్ కాదు. పిల్లల కోసం అసలే కాదు" అని విశ్వక్ సేన్ హెచ్చరిస్తున్నాడు. అది ఎలాంటి కల్ట్ కంటెంట్ అనేది టీజర్ వచ్చిన తర్వాత అందరికీ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# ఎమోషనల్



మూవీ మొఘల్ డి.రామానాయుడు మనవడిగా సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చి ' బాహుబలి : ది బిగినింగ్', 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు రానా దగ్గుబాటి . 'బాహుబలి' సిరీస్‌లో పోషించిన 'భల్లాలదేవ' పాత్రతో రానా భారీ క్రేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఆ పాత్ర కోసం ఆయన శారీరకంగా పడిన కష్టం, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ గురించి అప్పట్లో విస్తృతంగా చర్చ జరిగింది. అందులో విలన్‌గా నటించినప్పటికీ హీరోకి ఏమాత్రం తగ్గకుండా తనదైన ముద్ర వేసిన రానా, ఆ తర్వాతి కాలంలో అనేక విభిన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగారు. అయితే 'బాహుబలి' విజయానంతరం ఆయన వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు మాత్రం అభిమానులను షాక్‌కు గురి చేశాయి. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రానా తన అనారోగ్య సమస్యల గురించి మనసు విప్పి మాట్లాడారు. కిడ్నీ సమస్యలు తీవ్రరూపం దాల్చడంతో శస్త్రచికిత్స కోసం అమెరికా వెళ్లాల్సి వచ్చిందని. ఆ సమయంలో తన ముందున్న ఏకైక లక్ష్యం 'బతకడం' మాత్రమేనని, సినిమా కెరీర్ లేదా ఇమేజ్ గురించి ఆలోచించే స్థితిలో తాను లేనని పేర్కొన్నారు. దాదాపు ఏడాది పాటు చికిత్స తీసుకున్నాక భారత్‌కు తిరిగి వచ్చేటప్పుడు తన శరీరంలో వచ్చిన మార్పులు చూసి తానే ఆశ్చర్యపోయానని తెలిపారు. అద్దంలో చూసుకుంటే తనను తాను గుర్తుపట్టలేనంతగా కృశించిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య సమయంలో తన మానసిక స్థితి కూడా పూర్తిగా మారిపోయిందని రానా వెల్లడించారు. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ గురించి చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అనారోగ్య సమయంలో వరుణ్ తనను పరామర్శించడానికి వచ్చాడని గుర్తుచేసుకున్న రానా, "అతడిని చూస్తుంటే పాత రానా కనిపించినట్లు అనిపించింది. నేను ఉండాల్సిన రూపంలో అతడు ఉన్నాడు. నా కథలన్నీ అతడికే ఇచ్చేయాలా? అని కూడా ఒక క్షణం అనిపించింది" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తనలో వచ్చిన మార్పును వరుణ్‌లో చూసుకున్నానని ఆయన చెప్పిన మాటలు అభిమానులను కదిలించాయి. అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తున్న సమయంలో ఓ ఇమిగ్రేషన్ అధికారి తనను 'కింగ్ భల్లాలదేవ' అని పిలవడం తనకు మళ్లీ ఆ పాతరోజుల్ని గుర్తు చేసిందని రానా ఆనందంగా వివరించారు. అనారోగ్య పోరాటం తనలో మానసిక దృఢత్వాన్ని పెంచిందని, ఆరోగ్యం కంటే గొప్పది ఏదీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రానా నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా బిజీగా ఉన్నారు. వివిధ చిత్రాల్లో అతిథి పాత్రలు పోషిస్తూ, కొత్త ప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నారు.

# ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా

'రెక్కీ', 'విరాటపాలెం' మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ ' డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు '. 'కనబడుటలేదు' అనేది దీనికి ట్యాగ్ లైన్. ఇందులో రాజీవ్ కనకాల, ఉదయభాను, వాసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో నటించారు. గాయత్రి భార్గవి, హిమ బిందు ఇతర పాత్రలు పోషించారు. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించారు. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. 'అమ్మికి ఏమైందో అని భయంగా ఉంది రమేషా' అనే డైలాగ్‌తో ప్రారంభమైన 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తించేలా సాగింది. జాబ్ కోసం హైదరాబాద్ వచ్చిన స్వాతి అనే అమ్మాయి మిస్సవ్వడం, ఆమెను వెతకడానికి పోలీసులు రంగంలోకి దిగడం, ఇన్వెస్టిగేషన్ సాగే క్రమంలో ఎదురయ్యే ట్విస్టులు, మిస్సయిన కూతురి కోసం ఓ తండ్రి పడే వేదన.. ఈ ట్రైలర్ లో చూపించారు. ఓవైపు తండ్రీకూతుళ్ల మధ్య ప్రేమను ఆవిష్కరిస్తూనే.. మరోవైపు ఇన్వెస్టిగేటివ్ ఎలా సాగిందనేది ఉత్కంఠభరితంగా చూపించారు.

'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' సినిమాలో రాజీవ్ కనకాల, వాసంతిక తండ్రీకూతురుగా కనిపించారు. రెబెకా జోసెఫ్ అనే పవర్ ఫుల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పాత్రలో యాంకర్ ఉదయ భాను నటించింది. 'కళ్ల ముందే ఏదో ఉంది.. కానీ ఏదో మిస్ అవుతున్నాను.. ఏం మిస్ అవుతున్నాను' అంటూ ఆమె చెప్పే డైలాగ్స్‌తో సినిమాలో చాలానే ట్విస్టులు ఉన్నాయని అర్థమవుతోంది. అసలు స్వాతి ఎలా మిస్ అయింది? దీని వెనుకున్నది ఎవరు? హాస్టల్‌లో స్నేహితులు కారణమా? ఆఫీసులో కొలీగ్స్ కారణమా? ఈ కేసులో తండ్రి పాత్ర ఏంటి? అనే పలు రకాల ప్రశ్నల్ని లేవనెత్తేలా ఈ ట్రైలర్‌ను కట్ చేశారు.



# ఎంటర్‌టైనర్‌గా

ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ' మిరాకిల్ ' మూవీ టాలీవుడ్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'సత్య గ్యాంగ్', 'ఫైటర్ శివ' చిత్రాలతో దర్శకుడిగా తనదైన ముద్ర వేసుకున్న ప్రభాస్ నిమ్మల ఈ ప్రాజెక్ట్‌తో మరో కమర్షియల్ హిట్ లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తుండగా, సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 16న విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతుండగా, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ్ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. జనార్ధన్, యోగి కాత్రే, విజయ్ సూర్య, ఇంతియాజ్, సాయిబాబా, దిల్ రమేష్, ఝాన్సీ, సూర్యనారాయణ, శ్రీధర్, శ్రీకాంత్, శివ, ఆమని, హైమావతి, నవ్య (అమ్ము), సమీర్ దత్తా, అనుశ్రీ, బెజవాడ మస్తాన్, ఆర్. కుమార్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే, సురేందర్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, విశ్వనాధ్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. రాంబాబు గోసాల సాహిత్యం అందిస్తుండగా, శ్రీను ఫైట్స్‌ను డిజైన్ చేస్తున్నారు. కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం అన్నీ ప్రభాస్ నిమ్మలే నిర్వహించడం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ విజయవంతంగా పూర్తి చేసుకున్న 'మిరాకిల్' టీమ్ మూడో షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో హీరోయిన్ హెబ్బా పటేల్ ఈ ప్రాజెక్ట్‌లో చేరడం సినిమాపై మరింత హైప్‌ను పెంచింది. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రలో ఆమె కనిపించబోతున్నట్లు యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగే మూడో షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొననుందని మేకర్స్ తెలిపారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల ఈ చిత్రాన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు స్ట్రాంగ్ యాక్షన్ బ్లాక్స్‌తో రూపొందిస్తున్నారని నిర్మాతలు వెల్లడించారు. హెబ్బా పటేల్ గ్లామర్, శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు 'మిరాకిల్' చిత్రానికి హైలైట్స్‌గా నిలుస్తాయని పేర్కొన్నారు. టైటిల్‌కు తగ్గట్టే ప్రేక్షకులకు ఒక మాస్ ఎంటర్టైనింగ్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో చిత్రాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు.



Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.